- 4 NOV 2020

- 4 NOV 2020 ANDHRA JYOTHI

## స్ట్రాంగ్‌రూమ్ పరిశీలన

యానాం, నవంబరు 3: ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్‌రూమ్‌ను పరిపాలనాధికారి శివరాజ్‌మీనా మంగళవారం పరిశీలించారు. పుదుచ్చేరి ఎన్నికల అధికారి ఆదేశాలతో ప్రతీనెల ఒకసారి పరిశీలన చేస్తారు. మంగళవారం సాయంత్రం స్థానిక మీని సివిల్‌స్టేషన్‌లోని స్ట్రాంగ్‌రూమ్‌ను ఆయన పరిశీలించారు. ఎన్నికలశాఖ సిబ్బంది వంశీ, ప్రసాద్ పాల్గొన్నారు.

**యానాం:** అట్లతద్ది సందర్భంగా మంగళవారం మహిళలులక్ష్మీదేవికి విశేష పూజలు చేసి ముత్తైయిదువులకు వాయినాలు ఇచ్చారు. యానాం రాజీవ్‌గాంధీ బీచ్ వద్ద గౌతమీ గోదావరిలో మహిళలు దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు. లలితాదేవి ఆలయం, రాజరాజేశ్వరీ అమ్మవారి ఆలయాల్లో మహిళలు పూజలు నిర్వహించారు.

ENADU

- 4 NOV 2020

## విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

**యానాం:** పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు ప్రతి ఒక్కరూ కరోనా వైరస్ విషయంలో పూర్తిస్థాయిలో అప్రమత్తత పాటించాలని విద్యాశాఖాధికారి కాళే సాయినాథ్ సూచించారు. స్థానిక రాజీవ్‌గాంధీ ప్రభుత్వ ఆంగ్లమాధ్యమ పాఠశాలను మంగళవారం తనిఖీచేసి విద్యార్థులతో మాట్లాడారు. ఈ నెల 9 నుంచి పాఠశాలలు ప్రారంభించేందుకు ఏర్పాట్లుచేస్తున్నామని విలేకరులకు సాయినాథ్ తెలిపారు.

SAKSHI

- 4 NOV 2020

## స్ట్రాంగ్ రూమ్ పరిశీలన



మినీసివిల్‌స్టేషన్‌లోని స్ట్రాంగ్‌రూమ్‌ను పరిశీలిస్తున్న ఆర్‌ఏఓ మీనా

యానాం: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు స్థానిక మినీసివిల్ స్టేషన్‌లోని స్ట్రాంగ్‌రూమ్‌ను ఆర్ ఏఓ శివరాజ్‌మీనా మంగళవారం పరిశీలించారు. ప్రతినెలా ఈవీఎమ్‌లు, వీవీప్యాట్‌లు ఉన్న గదిని వివిధ రాజకీయపక్షాల సమక్షంలో తెరిచి చూడాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో నవంబర్ నెలకు సంబంధించి స్ట్రాంగ్‌రూమ్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికలశాఖ డీలింగ్ అధికారి నేతల వంశీకృష్ణ, వివిధ రాజకీయపక్షాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## రాజ్‌నివాస్ ముట్టడికి యత్నం

యానాం: వివిధ ప్రభుత్వ రంగ సంస్థలైన ప్యాప్సికో తదితరమైన వాటిలో పనిచేస్తున్న వందలాదిమంది సిబ్బంది తమకు నెలలుగా చెల్లించాల్సిన బకాయి జీతాలను తక్షణం చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రాజ్‌నివాస్ ముట్టడికి ప్రయత్నించడంతో పోలీసులు అడ్డుకోవడంతో ఇరు వర్గాల మధ్య తోపులాట చోటుచేసుకుంది. ముందుగా ఆల్ ఇండియా ట్రేడ్‌యూనియన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న సిబ్బంది చీఫ్ పోస్టాఫీస్ వరకు ర్యాలీని నిర్వహించారు.

## కొత్తగా ఏడు పాజిటివ్ కేసులు

యానాం: నియోజకవర్గ పరిధిలో మంగళవారం కొత్తగా ఏడు కరోనా పాజిటివ్ కేసులు నిర్ధారణ అయ్యాయి. పుదుచ్చేరివ్యాప్తంగా కోవిడ్-19 రికవరీ రేటు నాలుగు నెలల కాలంలో మొదటిసారిగా 90శాతం నమోదైందని వైద్యాధికారులు తెలిపారు. పుదుచ్చేరి వ్యాప్తంగా నాలుగు రీజియన్‌లైన యానాం , మాహే, కారైకల్, పుదుచ్చేరిల్లో మొత్తం 35,178 పాజిటివ్ కేసులు నమోదుకాగా 31,627 మంది ఆరోగ్యవంతంగా డిశ్చార్జ్ అయ్యారు. ఆవిధంగా 89.9 శాతం రికవరీ రేటు నమోదైంది. యాక్టివ్ కేసులు తగ్గుతున్నాయన్నారు. పాజిటివిటీ రేటు సైతం 2.5గా ఉందని గత మూడునెలల్లో ఇదే తక్కువ అన్నారు. పుదుచ్చేరిలో అత్యధికంగా 2,059 మంది హోమ్ ఐసోలేషన్‌లో, 458మంది ఆస్పత్రుల్లో చికిత్సపొందుతున్నారని, యానాంలో 53మంది హోమ్ ఐసోలేషన్‌లోను, 59 మంది జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్నారన్నారు.

## పూజలు చేసిన మహిళలు

యానాం: నియోజకవర్గ పరిధిలో అట్లతద్దె వేడుకలను మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అట్లతదియ ప్రాధాన్యతను శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ అర్చకులు పెద్దింటి లక్ష్మణాచార్యులు వివరిస్తూ విదియ, తదియ ఘడియల్లో సహజంగా చంద్రుడు ఉదయించే సమయంలో మహిళలు చంద్రోదయ ఉమావ్రతాన్ని నిర్వహించుకుంటారన్నారు. ఈ నేపథ్యంలో పరమేశ్వరుడి పతియైన పార్వతీదేవినుద్దేశించి చేసుకునే వ్రతంలో భాగంగా మహిళలు అట్లును నైవేద్యంగా పెట్టుకుంటారని తెలిపారు. అట్లతదియ కాలక్రమేణా అట్లతద్దెగా మారిందని తెలిపారు. ఈ సందర్భంగా గౌతమీగోదావరి పాయ వద్ద మహిళలు విశేషపూజలు నిర్వహించారు.



గౌతమిగోదావరి వద్ద మహిళల పూజలు

PRAJA SAKTHI

- 4 NOV 2020

## 100 మందికి షూలు అందజేత

ప్రజాశక్తి - యానాం

యానాంలో త్వరలో జరుగనున్న కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి సిద్ధపడుతున్న సుమారు 100 మంది యువకులకు మంత్రి మల్లాడి కృష్ణారావు మంగళవారం షూలు పంపిణీ చేశారు. మల్లవరపు దయానందరావు ఆధ్వర్యంలో దయాలత, లంక చంద్రరావు ఆర్థిక సాయంతో పంపిణీ చేసినట్లు తెలిపారు. పుదుచ్చేరిలో జరగాల్సిన రిక్రూట్‌మెంట్ టెస్టులను కరోనా కారణంగా యానాం నుంచి పాల్గొనే వారికి ఇక్కడే ఏర్పాటు చేసినట్టు తెలిపారు.